TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 230 | బుధవారం 12-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి
- నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు
- సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్
- ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు



నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్దంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

**పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి**



- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ఆగస్టు 12న సంపూర్ణ సూర్యగ్రహణం..

**మన దగ్గర ప్రభావం ఉంటుందా?**




ఆగస్టు 12న (బుధవారం) అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇదే రోజు ఆషాఢ బహుళ అమావాస్య (చుక్కల అమావాస్య) కూడా కావడం విశేషం. ఈ గ్రహణం భారతదేశంలో కనిపించకపోయినా, ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రత్యక్షమవుతుంది. అందువల్ల ఈ గ్రహణానికి సంబంధించిన శాస్త్రీయ, ధార్మిక, జ్యోతిషపరమైన అంశాలను తెలుసుకోవడం అవసరం.

పేజి 2లో ▶

## మీతో ఉన్నది ఎవరు..?:

**రాహుల్ హాలిడే పిక్‌పై కేంద్రమంత్రి వ్యాఖ్యలు**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాలిడే ఫొటోపై భాజపా నేత విమర్శలు చేశారు. వాటిని హస్తం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆ హాలిడే ఫోటోలో రాహుల్ గాంధీ ఒక బోట్‌లో కూర్చొని ఉన్నారు. ఆయన పక్కన ఒక బాలుడు, మహిళ కనిపిస్తున్నారు. దానిని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసి, అనుచిత వ్యాఖ్యలు చేశారు. పేజి 2లో ▶

## ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

- సీఎం రేవంత్ సోదరులకు టెసరాట్ సంస్థతో సంబంధం లేదు
- బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ.90 లక్షలు కాగా.. ఇప్పుడు రూ.1.5 కోట్లు
- బోర్డు నిర్ణయించిన ధర కంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు
- 32 దరఖాస్తుల్లో టెసరాట్ ఒకటి మాత్రమే
- నిబంధనల ప్రకారమే భూ కేటాయింపులు జరిగాయి

హైదరాబాద్: టెసరాట్ సంస్థకు భూ కేటాయింపుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేశారంటూ ఆయన అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ.90లక్షలకు ఇస్తే.. మేం రూ.కోటిన్నరకు ఇచ్చాం. బోర్డు డిసైడ్ చేసిన దానికంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు. 32 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో ఒకటి టెసరాట్ కంపెనీ. నిబంధనల ప్రకారమే కేటాయింపులు జరిగాయి.

పేజి 2లో ▶



## రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్దపెద్ద కంపెనీలకు యజమానులా?: కేటీఆర్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. "సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారు" అని కేటీఆర్ ఆరోపించారు.

## కనుల పండుగగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం



ఆదోని సాంస్కృతికం: ఆదోని పట్టణ శివారు కొండ గుహలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం మంగళవారం కనులపండుగ జరిగింది. ఆషాఢ మాసం ఆఖరి మంగళవారం పురస్కరించుకుని ఆలయంలో వెలిసిన అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు టెంకాయలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివస్తున్నారు.

## అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు లైన్ క్లియర్..

**పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**




అమరావతి: ఏపీ రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు అడ్డంకులు తొలగాయి. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను అనుసరించలేదని.. భూసేకరణ నోటిఫికేషన్, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని పలువురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పేజి 2లో ▶

## ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక

- వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- పాలకొల్లు సభలో మంత్రి అచ్చన్నాయుడు



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యంచుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజనా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు.ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు. పేజి 2లో ▶

## 'పర్సన్' అంటే పిల్లలే కాదు: మిస్సింగ్ కేసులపై సుప్రీం దిగ్భ్రాంతి



ఒక వ్యక్తి తప్పిపోయారని సమాచారం అందగానే పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వయసు, లింగంతో సంబంధం లేకుండా అదృశ్యమైన వ్యక్తి విషయంలో తక్షణమే స్పందించాలని తేల్చిచెప్పింది. తాము గతంలో ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్న 'పర్సన్' అనే పదం కేవలం పిల్లలకే పరిమితం కాదని తెలిపింది. తమ ఆదేశాలు పాటించని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ధిక్కార చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

పేజి 2లో ▶

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక

12-08-2026

# సంపాదకీయం

## అంతిమ పరిష్కారం.. 'నీట్' రద్దు!

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పేరుతో జెన్ జీ యువత, విద్యార్థులు ఇటీవల ఒక అపూర్వ నిరసన చేపట్టారు. ఆ ఆందోళన ఫలితంగా కాలవాహినిలో మరుగున పడిన వివిధ అంశాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. వాటిలో ఒకటి-- 'నీట్' రద్దు; మరొకటి-- 'విద్యను ఉమ్మడి జాబితా నుంచి తొలగించి రాష్ట్రాల జాబితాలోకి తిరిగి చేర్చడం'.

వైద్యవిద్యా కోర్సులు ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్‌లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించే 'నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్' (నీట్)ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాటి నుంచీ అది వివాదాస్పదంగానే ఉన్నది. వైద్య విద్యలో శిక్షణ కోసం రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల వల్ల అనేక అక్రమాలు చోటుచేసుకోవడంతో పాటు విద్యార్థులపై విపరీతమైన ఆర్థిక భారం పడి, వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నందున జాతీయ స్థాయిలో ఒకే విధమైన ప్రవేశ పరీక్ష ఉండాలని కొందరు నిపుణులు సూచించారు. వైద్య విద్యలో ప్రవేశించడానికి అవసరమయ్యే అర్హతా పరీక్ష జాతీయ స్థాయిలో ఒకేవిధంగా ఉండాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) సైతం కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ సూచనల మేరకు కేంద్రం 2013లో వైద్య విద్యకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష 'నీట్'ను ప్రవేశపెట్టింది. అయితే, అప్పటి నుంచి ఈ ఏడాది వరకు 5 సార్లు 'నీట్' నిర్వహణలో పలు అక్రమాలు సంభవించాయి. ఆ అవకతవకలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. వైద్య ప్రవేశ పరీక్షను పూర్తిగా రద్దు చేసి తిరిగి నిర్వహించిన సందర్భాలు... గతంలో 2015లో ఖాళీ విషయంలో, తాజాగా 2026లో నీట్ విషయంలో చోటుచేసుకున్నాయి. ఇది గమనార్హమైన వాస్తవం. 'నీట్'కు ప్రతి ఏటా హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య సగటున 21 లక్షలు ఉంటుండగా, వారిలో 11 నుంచి 13 లక్షల మంది దాకా అర్హత సాధిస్తున్నారు. వీరిలో కేవలం 1 లక్షా 10 వేల నుంచి 1 లక్షా 25 వేల మంది వరకూ ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో ప్రవేశం పొందుతున్నారు. అంటే, 'నీట్' రాసిన వారిలో సీట్లు పొందేవారి సంఖ్య కేవలం 6 శాతంగా మాత్రమే ఉంటోంది.

విధానపరంగా చూసినప్పుడు జాతీయ స్థాయిలో ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహించడం అన్నది సముచితంగా కనిపిస్తోంది. అయితే 'నీట్' నిర్వహణలో అనేక లోపాలు, వైరుధ్యాలు ఉన్నాయనేది ఒక వాస్తవం. లక్షలాది విద్యార్థుల జీవితాలతో ముడివడి ఉన్న 'నీట్'ను లోపరహితంగా నిర్వహించలేకపోవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోంది. ఈ ఏడాది (2026) 'నీట్' పరీక్ష రద్దు కావడంతో 12 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జీవితాన్ని పణంగా పెట్టి కష్టపడి చదివే విద్యార్థులకు పేపర్ లీకేజీ వంటి అక్రమాలు అశనిపాతంగా పరిణమిస్తున్నాయి. పరీక్ష రద్దు కావడంతో తీవ్రమైన మానసిక ఒత్తిడికిలోనై కుప్పకూలిపోతున్నారు. రెండోసారి ఫీజు లేకుండా పరీక్ష నిర్వహించినప్పటికీ.. అందుకు చాలామంది విద్యార్థులు సన్నద్ధం కాలేకపోవడం ఓ చేదు వాస్తవం.'నీట్'ను రద్దు చేయాలన్న డిమాండ్ ఊపందుకోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే పరీక్షా పత్రాల లీకేజీలు, ఇతర అక్రమాల వంటివి మాత్రమే కాకుండా అసలు ఈ పరీక్షను నిర్వహిస్తున్న తీరే దేశ సమాఖ్య వ్యవస్థను సవాల్ చేసే విధంగా ఉండటం ప్రధానంగా కనిపిస్తోంది. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ దేశంలోని 22 భాషల్ని అధికారికంగా గుర్తించింది. అయితే ఆశ్చర్యకరంగా 'నీట్' ప్రశ్న పత్రం 13 భాషల్లో మాత్రమే ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించడానికే 'నీట్' అని చెప్పే కేంద్ర ప్రభుత్వం ఈ లోపాన్ని ఎలా సమర్థించుకుంటుంది? ఈ 13 భాషలలో ప్రవేశం లేని విద్యార్థులు తమకు రాని ఏదో ఒక భాషలో లేదా ఇంగ్లీషును ప్రత్యామ్నాయంగా ఎంచుకొని అందులో పరీక్ష రాయాలి. అంటే, 'నీట్'లో 9 భాషల విద్యార్థులకు ఎంత అన్యాయం జరుగుతుందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ సరిపోతుంది.

'నీట్'లో మరో కీలకమైన లోపం ఏమంటే ప్రశ్న పత్రాన్ని 'సీబీఎస్ఈ' సిలబస్‌ను ఆధారం చేసుకొని రూపొందిస్తున్నారు. విద్యార్థుల్లో అత్యధికులు తమ రాష్ట్రంలో అమలు చేసే రాష్ట్ర సిలబస్‌ను మాత్రమే చదువుతారు. అంటే, 'నీట్'కు హాజరవుతున్న సీబీఎస్ఈ సిలబస్ విద్యార్థులకు ఇతరుల కంటే అదనపు ప్రయోజనం ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'నీట్' రద్దు చేయాలని మొదటి నుంచీ పలు విధాలా పోరాటం చేస్తున్న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం '2021లో వైద్య విద్యా ప్రవేశాలపై ఆ జాతీయ ప్రవేశ పరీక్ష ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి 'ఏకే రాజన్' కమిటీని ఏర్పాటు చేసింది. కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందేవారికే 'నీట్'లో దాదాపు 90 శాతం సీట్లు లభిస్తున్నాయని, 'నీట్' అన్నది వేల కోట్ల రూపాయల విద్యా వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారిందని, మెడికల్ డాక్టర్ కావాలనుకుంటున్న పేద, వెనుకబడిన వర్గాల హక్కులను, ప్రయోజనాలను ఇది కాలరాస్తోందని ఏకే రాజన్ కమిటీ నివేదిక వెల్లడించింది. మరి ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న సహజంగానే సర్వత్రా చర్చకు వస్తోంది: 'విద్య అన్నది విద్యార్థి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడం కోసం నేర్చుకునేదా? లేక విజ్ఞానం, నైపుణ్యాలు సముపార్జించి, తద్వారా ఉపాధి పొందే మార్గంగా ఎంచుకునేదా?' 'నీట్' పరీక్ష లేనప్పుడు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వైద్య విద్యనభ్యసించి అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడి ప్రసిద్ధ వైద్యులుగా భారతీయులు ఎంతో పేరు గడించారని కొందరు గుర్తు చేస్తున్నారు. గల్ఫ్ దేశాలలో, ఇంగ్లాండ్‌లో ఉన్న వైద్యులలో 20శాతం మంది భారతీయులేనని గణాంకాలు తెలియజేస్తున్నాయి. అంతేకాదు, 'నీట్' మొదలయ్యాక గత కొన్నేళ్లుగా దేశంలో వైద్య విద్యనభ్యసించే విద్యార్థులలో తగిన ప్రమాణాలు లేవన్న విమర్శ కూడా వినిపిస్తోంది.

పలు రాష్ట్రాలు, ప్రత్యేకించి ఈశాన్య ప్రాంత రాష్ట్రాలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన బిహార్, రాజస్థాన్ మొదలైనవి కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. ఈ రాష్ట్రాలపై ఆర్థిక భారం తగ్గించడం కోసమే కీలకమైన 'విద్య'ను రాష్ట్రాల జాబితా నుంచి తొలగించి 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలో చేర్చారు. అప్పటి నుంచి ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి కేంద్రం ఇతోధికంగా రాష్ట్రాలకు నిధులు అందిస్తూ వస్తోంది. ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి కేంద్రం 'సర్వశిక్షా అభియాన్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. అయితే, దేశంలో ప్రతి రాష్ట్రానికీ తమదైన ప్రత్యేక భాషా సంస్కృతులు ఉన్న నేపథ్యంలో స్థానిక అవసరాల రీత్యా అవసరమైన విద్యా వ్యవస్థను, విద్యా విధానాన్ని తమకు తాముగా రూపొందించుకునే స్వేచ్ఛ కోసం విద్యను రాష్ట్ర జాబితాకు బదలాయించాలని తమిళనాడు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఈ డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమైన సమాఖ్యవాద సూత్రాన్ని 'నీట్' ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ, ఆ జాతీయ ప్రవేశ పరీక్ష రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విద్యా విషయమై నిర్ణయాలు తీసుకునే రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని 'నీట్' హరించివేస్తోందని కూడా ఆ పిటిషన్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా.. 'నీట్' పరీక్ష గ్రామీణ ప్రాంతాలు, రాష్ట్ర బోర్డు విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నది కనుక అది రాజ్యాంగ అధికరణ 14 (చట్టం ముందు అందరూ సమానులే) ప్రకారం సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోందని కూడా ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఇంకా తుది తీర్పు వెలువరించలేదు. కేంద్రం, రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి రాజ్యాంగ అధికరణ 131 సుప్రీంకోర్టుకు అధికారాలు కల్పించింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రాలకు అనుకూలంగా ఉండవచ్చునే అభిప్రాయం న్యాయ వ్యవస్థ వర్గాలలో వ్యక్తమవుతోంది. అమెరికాతోపాటు పలు దేశాలలో విద్యను స్థానిక ప్రభుత్వాలు, రాష్ట్రస్థాయి ప్రభుత్వాలే నిర్వహిస్తున్నాయి. ఫెడరల్ ప్రభుత్వాలు విద్యలో జోక్యం చేసుకోవు.మన దేశంలో కూడా విద్యను రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చవలసిన అవసరమున్నది. దీనివల్ల రాష్ట్రాలు గతంలో వలే తమ సొంత విధానాలు, ప్రమాణాలను నిర్ణయించుకోవడానికి, స్వయం ప్రతిపత్తితో

## 'పర్సన్' అంటే పిల్లలే కాదు: మిస్సింగ్ కేసులపై సుప్రీం దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
"పర్సన్ అనే పదం కేవలం పిల్లలకే వర్తిస్తుందని, పెద్దలకు కాదని కొన్ని రాష్ట్రాలు భావిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అది తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. అది ఒక ఉద్దేశపూర్వక భ్రమ అని మేం భావిస్తున్నాం. మా గత ఉత్తర్వుల్లో ప్రస్తావించిన అంశాలు స్పష్టంగా ఉన్నాయి. 'వ్యక్తి' అనే పదానికి వయసు, లింగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరని అర్థం" అని సుప్రీం (రాబజూతీవఎవ జశీబతీ) ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది.
తప్పిపోయిన వ్యక్తిని గుర్తించడానికి కావాల్సిన బృందాన్ని వెంటనే రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి మిస్ అయిన తర్వాత తొలి గంటలు కీలకమని, ఆ సమయంలోనే పోలీసులు తక్షణం స్పందిస్తే.. వారిని గుర్తించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని పేర్కొంది. అలాగే ఆ వ్యక్తిని కాపాడిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా కుటుంబ సభ్యులకు అప్పగించాలని సూచించింది.

## అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు లైన్ క్లియర్..

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును ఇటీవల రిజర్వు చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రక్రియను అడ్డుకోలేమని హైకోర్టు పేర్కొంది.

## ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి
ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు. సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ఆయన ఆరోపణలు చేయడం.. ఐదు ఎకరాల్లో రూ.34 కోట్లతో ఏర్పాటయ్యే కంపెనీని రూ.200 కోట్ల సంస్థగా కేటీఆర్ చెప్పడం ఆశ్చర్యంగా ఉంది.
బీఆర్ఎస్ హయాంలో ముడుపులు తీసుకునే కంపెనీలకు భూములు ఇచ్చారా? తక్కువ ధరకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ సమాధానం చెప్పాలి. మీడియాలో వస్తుందని నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. పీఎం ఏక్తామాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయి. పరిశ్రమలు రావొద్దనే హిడెన్ అజెండాతో కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు. ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు. బీఆర్ఎస్ హయాంలో లీజుకు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేశారు. అప్పుడు కేటీఆర్‌కు తప్పనిపించలేదా?బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం కలలో మాట" అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

## ఏపీలో గిరిజనుల కోసం 'శక్తి' కార్యక్రమం.. 4 ప్రత్యేక కమిటీల ఏర్పాటు

అమరావతి: గిరిజన ప్రాంతాల్లో గ్రామసభల బలోపేతానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏజెన్సీలో గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా 'శక్తి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ప్రతి గ్రామసభ పరిధిలో 4 ప్రత్యేక (హక్కులపై అవగాహన, వనరుల ప్రణాళిక, సంస్కృతి-క్రీడలు, విద్యా-సంక్షేమం) కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీల్లో 50 శాతం స్థానాలు మహిళలకు కల్పించాలని నిర్ణయించింది. ప్రతి కమిటీకి ఛైర్‌పర్సన్, సెక్రటరీగా గిరిజనులకే పూర్తి అవకాశం కల్పించనుంది. ఈ కమిటీల ద్వారా అటవీ వనరులు, గిరిజన సంస్కృతి పరిరక్షణ, పెసా చట్టం అమలు, సంక్షేమ పథకాలపై పల్లెల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యమని పేర్కొంది. క్షేత్రస్థాయిలో ఈ కమిటీలను పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## పాతబస్తీ మెట్రో పనుల్లో

# వేగం పెంచాలి

పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి
తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లత్రో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.
22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లక్రు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు.
సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి
2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## ఆగస్టు 12న సంపూర్ణ

# సూర్యగ్రహణం..

మొదటిపేజీ తరువాయి
2026లో తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఇదే..
ఈ ఏడాదిలో సంభవించే తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఇదే కావడం విశేషం.ఈ గ్రహణం ప్రపంచంలోని 55 దేశాల్లో ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది. వాటిలో స్పెయిన్, ఐస్‌లాండ్ దేశాల్లో మాత్రమే సంపూర్ణ సూర్యగ్రహణం ప్రత్యక్షమవుతుంది. మిగిలిన 53 దేశాల్లో పాక్షిక సూర్యగ్రహణం మాత్రమే దర్శనమిస్తుంది.
గ్రహణ సమయం (భారత కాలమానం ప్రకారం)..
పాక్షిక గ్రహణ ప్రారంభం: సాయంత్రం సుమారు 7 గంటలకు
సంపూర్ణ గ్రహణ ప్రారంభం: రాత్రి దాదాపు 9.15 గంటలకు
గరిష్ఠ గ్రహణం: రాత్రి సుమారు 11.17 గంటలకు
సంపూర్ణ దశ ముగింపు: రాత్రి సుమారు 1.20 గంటలకు (ఆగస్టు 13)
గ్రహణం ముగింపు: తెల్లవారుజామున సుమారు 3.30 గంటలకు
ఈ గ్రహణం ప్రత్యేకత ఏమిటి?
ఈ సంపూర్ణ సూర్య గ్రహణంలో చంద్రుడు సూర్యబింబాన్ని పూర్తిగా కప్పివేయడంతో, కొన్ని ప్రాంతాల్లో సుమారు రెండు నిమిషాలకు పైగా సంపూర్ణ చీకటి ఏర్పడుతుంది. అదే సమయంలో సాధారణంగా కనిపించని సూర్యుని బాహ్య వాతావరణమైన 'కరోనా (జశీతీశీఋ)' స్పష్టంగా దర్శనమిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఖగోళ శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తారు. ఐరోపాలోని కొన్ని ప్రాంతాల్లో పాక్షిక గ్రహణం కొనసాగుతుండగానే సూర్యాస్తమయం జరుగుతుంది. దీనిని 'గ్రస్తాస్తమయ గ్రహణం' అని పిలుస్తారు.
భారతదేశంలో ప్రభావం ఉందా?
ఈ గ్రహణం భారతదేశంలో ఎక్కడా కనిపించదు. అందువల్ల భారతదేశ ప్రజలకు ప్రత్యక్ష గ్రహణ దర్శనం ఉండదు. ధర్మశాస్త్రాలలో ప్రధానంగా దృశ్యగ్రహణమే ఆచారానికి ప్రమాణం. అందువల్ల భారతదేశంలో కనిపించని ఈ గ్రహణానికి సాధారణంగా సూతకం, దేవాలయాల మూసివేత, ఆహార నియమాలు, ప్రత్యేక శాంతులు వంటి ఆచారాలు అవసరం లేదని అనేక పంచాంగ సంప్రదాయాలు పేర్కొంటున్నాయి. ఈ సంపూర్ణ సూర్యగ్రహణం కర్కాటక రాశిలోని ఆశ్లేషా నక్షత్రంలో కేతుగ్రస్త సూర్యగ్రహణంగా సంభవిస్తోంది.
జ్యోతిష సంప్రదాయం ప్రకారం.. గ్రహణం ప్రత్యక్షంగా దర్శనమిచ్చే ప్రాంతాల్లో నివసించే ఆశ్లేషా నక్షత్రజాతకులు, కర్కాటక రాశివారు గ్రహణ శాంతి, జపం, దానం వంటి శాస్త్రోక్త పరిహారాలు ఆచరించడం శ్రేయస్కరంగా భావిస్తారు. భారతదేశంలో ఈ గ్రహణం కనిపించనందున మన దేశంలో నివసించే వారికి గ్రహణ శాంతులు అవసరం లేదు. గ్రహణం ప్రత్యక్షంగా కనిపించే దేశాల్లో నివసించే వారికి మాత్రమే ఆయా సంప్రదాయాల ప్రకారం ఈ నియమాలు వర్తిస్తాయి.
ఏ రాశుల వారిపై ఎలాంటి ప్రభావం?
అరిష్ట ఫలితాలు ఎక్కువగా ఉన్న రాశులు: కర్కాటక, సింహ, మేష, ధనుస్సు
అనుకూల ఫలితాలు ఉన్న రాశులు: వృషభ, కన్య, తుల, కుంభ
మిగిలిన రాశులు (మిథున, వృశ్చిక, మకర, మీన): శుభాశుభ మిశ్రమ ఫలితాలు గోచరిస్తాయి
గమనిక: ఇవి సాధారణ గోచార ఫలితాలు మాత్రమే. వ్యక్తిగత ఫలితాలు జన్మకుండలి, దశా-భుక్తులు, గోచారాలు, గ్రహణ నక్షత్ర సంబంధం వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి.
గ్రహణ సమయంలో ఏం చేయాలి?
భారతదేశంలో గ్రహణం కనిపించకపోయినా ఆధ్యాత్మికంగా ఈ సమయంలో గాయత్రీ మంత్ర జపం, ఆదిత్య హృదయ పారాయణం, నవగ్రహ స్తోత్రం, విష్ణు సహస్రనామం, మహామృత్యుంజయ మంత్ర జపం చేయడం శ్రేయస్కరంగా భావిస్తారు.
గ్రహణాన్ని వీక్షించే వారు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలివీ..
గ్రహణం కనిపించే దేశాల్లో ఉన్నవారు కళ్లతో నేరుగా సూర్యుడిని చూడరాదు.
×ూా 12312-2 ప్రమాణం గల జుఎశ్రీఅజూంవ +శ్రీఋంంవం మాత్రమే ఉపయోగించాలి.
టెలిస్కోప్, బైనాక్యులర్ లేదా కెమెరాతో ప్రత్యేక సౌర ఫిల్టర్ లేకుండా చూడడం వల్ల శాశ్వత కంటి నష్టం కలిగే ప్రమాదం ఉంది.
ఈసారి భారతదేశంలో గ్రహణం కనిపించనందున ప్రజలు ఎలాంటి అపోహలు, భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ఆషాఢ బహుళ అమావాస్యను తెలుగు ప్రాంతాల్లో చుక్కల అమావాస్యగా పిలుస్తారు. ఈ రోజున పితృదేవతలకు తర్పణం, అన్నదానం, వస్త్రదానం, గోసేవ, బ్రాహ్మణ సంతర్పణ వంటి పుణ్యకార్యాలు చేయడం విశేష ఫలప్రదమని శాస్త్రాలు పేర్కొంటాయి. కొన్ని ప్రాంతాల్లో మహిళలు కుటుంబ క్షేమం, సంతానాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## మీతో ఉన్నది ఎవరు..?:

మొదటిపేజీ తరువాయి
"రాహుల్‌జీ ఈ ఫొటో ఎప్పుడు, ఎక్కడ తీసుకున్నారు. మీతో ఉన్న వారెవరు..? వారెవరో తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది" అని మంత్రి పెట్టిన పోస్టు తీవ్ర విమర్శలకు దారితీసింది. మరోవైపు ఈ ఫొటో నెట్టింట్లో వైరల్ అవుతోంది.



దీంతో కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) పార్టీ స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను ఖండించింది. "వారు రాహుల్ గాంధీ మిత్రుడి కుటుంబ సభ్యులు. టెక్సాస్‌లో దిగిన చిత్రమది. ఈ తరహా ఆలోచన ఏమాత్రం తగదు. మీలో దాగిఉన్న నిరాశే ఇలాంటి స్పందనకు కారణమవుతోంది. అలా జరగకుండా చూసుకోండి. ఈ ఫొటో నిజమో కాదో మీరే తెలుసుకోవచ్చు" అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మండిపడ్డారు.
మామూలుగా రాహుల్ గాంధీ పార్టీ కార్యకలాపాల నుంచి అప్పుడప్పుడు విరామం తీసుకొని విదేశీ పర్యటనలకు వెళ్తుంటారు. వీటిపై భాజపా (దీజూ) విమర్శలు చేస్తూనే ఉంటుంది. "జూన్ 22 నుంచి జులై 13 మధ్యలో రాహుల్ విదేశీ పర్యటన రహస్యంగానే మిగిలిపోయింది. ఆయన ఎక్కడకు వెళ్లారు..? ఎవరిని కలిశారు..? ప్రయాణ ఖర్చుల్ని ఎవరు భరించారు..?" అని కొన్నిరోజుల క్రితం భాజపా ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
12-08-2026

# దేశాయిపల్లి రోడ్డుకు శాశ్వత పరిష్కారమేది?

- ప్రయాణికులకు నరకప్రాయంగా మారిన వరద కాలువ వంతెన రహదారి

బోయిన్‌పల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 11





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం దేశాయిపల్లి గ్రామం నుంచి కొదురుపాక వెళ్లే రహదారిలోని వరద కాలువ వంతెన సమీపంలో రోడ్డు దుస్థితి అడుగడుగునా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ రహదారి గుండా ప్రయాణించే నిత్య ప్రయాణికులు, రైతులు, ద్విచక్ర వాహనదారులు, భారీ వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఇది పాలకుల, అధికారుల అలసత్వానికి నిదర్శనమని సీపీఎం ప్రతినిధులు విమర్శించారు. గత 13 ఏళ్లుగా ఈ రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, శాశ్వతంగా బీటీ లేదా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. తద్వారా ఈ ప్రాంత వాసుల ప్రయాణ కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రహదారి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, గ్రామస్థులు మాడిశెట్టి గంగన్న, గోపాల్ రెడ్డి, కొంకటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో టీఆర్‌పీ నేతల విలేకరుల సమావేశం

- దండు వినోద్ పై ఆరోపణలు నిరాధారం: టీఆర్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని
- సీఎంఆర్ బియ్యం సేకరణపై సమగ్ర విచారణ చేపట్టాలి: రజిని డిమాండ్
- ఆ నగదుతో నాకు ఎలాంటి సంబంధం లేదు: టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్
- ప్రజా సమస్యలపై చట్ట పరిధిలోనే మన పోరాటం: రాజ్యాధికార పార్టీ నేతల వెల్లడి

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 11

సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని, జిల్లా అధ్యక్షుడు దండు వినోద్‌తో కలిసి మాట్లాడారు. తమ నాయకుడిపై నమోదైన కేసుకు సంబంధించిన వివరాలను, జిల్లాలో వివిధ రంగాల్లో నెలకొన్న పరిస్థితులపై తమ పార్టీ వైఖరిని వారు మీడియాకు వివరించారు. టీఆర్‌పీ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని మాట్లాడుతూ.. వినోద్‌పై మోపబడిన ఆరోపణల్లో నిజానిజాలు లేవని, చట్టబద్ధమైన విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాలని కోరారు. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా నిలవడమే తమ పార్టీ ఉద్దేశమని తెలిపారు. బాధితులు న్యాయం కోసం ఉన్నతాధికారులను, ప్రజా సంఘాలను ఆశ్రయిస్తున్నారని, వారికి చట్ట పరిధిలోనే న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు వ్యవస్థ నిష్పాక్షికంగా వ్యవహరించి, అర్హులకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలోని రైస్ మిల్లర్ల వ్యాపార లావాదేవీలపై, ధాన్యం సేకరణపై స్పందిస్తూ.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ప్రతి ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ఆకాంక్షించారు. బియ్యం సేకరణ (సీఎంఆర్) మరియు మిల్లుల నిర్వహణపై ఎలాంటి అనుమానాలున్నా సంబంధిత ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలు సమగ్ర విచారణ చేపట్టి స్పష్టత ఇవ్వాలని సూచించారు. రైతుల సంక్షేమం, ప్రభుత్వ నిధుల రక్షణే ధ్యేయంగా




అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఇటీవల బెయిల్‌పై విడుదలైన టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలు, ధాన్యం సేకరణలో జరిగే పొరపాట్లపై ప్రశ్నించినందుకే తనపై కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. సీఎంఆర్ ప్రక్రియలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, రికవరీ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అరెస్టు సమయంలో పోలీసులు చూపించిన నగదుతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. చట్టంపై, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# లింగంపేట ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా బోనాల వేడుకలు

- పోతురాజుల విన్యాసాలతో అదరగొట్టిన విద్యార్థులు
- తెలంగాణ సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకే వేడుకలు

చందుర్తి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 11







ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తి శ్రద్ధలతో బోనాలను శిరస్సున ధరించి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. బోనాల ఊరేగింపులో విద్యార్థులు పోతురాజుల వేషధారణలో వేసిన విన్యాసాలు, డప్పు చప్పుళ్లకు అనుగుణంగా వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ రజిత, మాట్లాడుతూ... భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, తెలంగాణ విశిష్ట పండుగల గొప్పతనాన్ని భావి తరాలకు అందించడానికే పాఠశాలలో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందో విద్యార్థులకు వివరిస్తూ, అమ్మవారి దయాకటాక్షాలతో ప్రజలంతా పాడిపంటలతో సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మౌనిక, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా బోనాల జాతర.. శ్రీ ఉజ్జయిని . మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 11

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రతినిత్యం అమ్మవార్ల ఆరాధనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో అలరిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయిని మహంకాళి, శ్రీ ప్రత్యంగిరా, శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆషాఢ మాసం ప్రజలందరికీ పవిత్రమైన మాసమని, బోనాల జాతరలో అమ్మవార్లను దర్శించుకోవడం తాను చేసుకున్న పుణ్యమని పేర్కొన్నారు. అఖిలాండ శక్తి స్వరూపిణులైన శ్రీ ఉజ్జయిని మహంకాళి, శ్రీ ప్రత్యంగిరా, శ్రీ భగలాముఖి అమ్మవార్లు ఒకే చోట కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వడం వేములవాడ ప్రజల అదృష్టమన్నారు. అమ్మవార్ల దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని, రైతులు సంతోషంగా




జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోనాల జాతరను వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీని, ముఖ్యంగా కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనలో కమిటీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ తుమ్ మధు, కౌన్సిలర్లు తోట రాజు, కొండ శేఖర్, అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాగుల విష్ణు ప్రసాద్, పాత సత్యలక్ష్మి, బైరి సతీష్ ముదిరాజ్ లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు కందుల క్రాంతి కుమార్, భివండి శ్రీనివాస్, నరేష్, మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.

# వీర్నపల్లిలో పొంగిపొర్లుతున్న చెరువులు.. రంగంపేట జంపన్న చెరువు నిండి అలుగు

వీర్నపల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 11



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. మండలంలోని మద్దిమల్ల రాయిని చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు దుంకడంతో, ఆ నీరు వీర్నపల్లి వెంకట్రాయిని చెరువులోకి చేరింది. ఆ చెరువు కూడా నిండి పొంగిపొర్లడంతో, వరద నీరు నేరుగా రంగంపేట జంపన్న చెరువులోకి చేరి అలుగు దుంకుతోంది. వరుసగా చెరువులన్నీ జలమయం కావడంతో మండలంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. దీనితో తాగునీరు, వ్యవసాయ సాగునీటికి ఎలాంటి ఢోకా లేకపోవడంతో స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరంభంలో వర్షాభావ సూచనలతో నిరాశలో ఉన్న వీర్నపల్లి మండల ప్రజలకు ఈ భారీ వర్షాలు తీవ్ర ఉపశమనాన్ని, ఆనందాన్ని నింపాయి.

# నారాయణపూర్ ముంపు బాధితుల పోరాటం

- "ఇళ్లకు కాదు.. గ్రామానికే పరిహారం ఇవ్వాలి"
- బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- వానకి వణుకుతూ .... ప్రాణ భయంతో బిక్కు బిక్కు

గంగాధర మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 11

కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో చెరువు విస్తరణ, ఎల్లంపల్లి జలాశయం నుంచి నీటి నింపుదలతో ముంపు ముప్పు పెరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు విస్తరణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడంతో పాటు, కట్ట కింద ఉన్న కొన్ని ఇళ్లకు మాత్రమే పరిహారం మంజూరు చేయడాన్ని గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నారు. నారాయణపూర్‌తో పాటు ఇస్తారుపల్లి, చర్లపల్లి, ఎన్.మంగపేట గ్రామాలకు ముంపు భయం ఉందని, గ్రామంలోని సుమారు 300 కుటుంబాలకు పరిహారం అందించి మొత్తం గ్రామాన్నే ముంపు గ్రామంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీలు ఇచ్చారని ... ఇప్పుడు ముంపు సమస్యపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసులను ఎత్తివేయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నారాయణపూర్ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీక్షకు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంఘీభావం తెలిపి బాధితులకు అండగా నిలిచారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, తమ సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రజలపై కేసులు పెట్టడం సరికాదని సుంకె రవిశంకర్ విమర్శించారు. "ప్రజల గొంతు నొక్కడం కాదు.. వారి సమస్యకు పరిష్కారం చూపాలి. నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించి బాధితులకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. నారాయణపూర్ ముంపు సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 11

జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి



ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ - మల్లారం రోడ్డును వెంటనే బాగు చేయాలి: బూరుగుపల్లి పరమేష్

- అధ్వాన్నంగా బి.ఎడ్ కాలేజ్ బ్రిడ్జి రోడ్డు.. బాగు చేయకపోతే నిరసనలు తప్పవు: బీజేపీ

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 11





వేములవాడ-మల్లారం బి.ఎడ్ కాలేజ్ సమీపంలోని బ్రిడ్జి రోడ్డు తీవ్ర అధ్వాన్నంగా మారి ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని వేములవాడ రూరల్ బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మండిపడ్డారు. తక్షణమే ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధులు.. ఆరు నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడంలో పూర్తి విఫలమయ్యారని విమర్శించారు. రూరల్ ప్రాంతాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమయ్యారని ఆరోపించారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.అలాగే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి హుందాగా వ్యవహరిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే వేములవాడ రూరల్ బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, బూత్ అధ్యక్షులు సాగర్ల నరేష్, సారా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత, గిరిజన జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలి : TSSWJA రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న

- జర్నలిజంలోనూ అణచివేత ఆందోళనకరం
- సిరిసిల్లలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ తొలి జిల్లా మహాసభ

రాజన్న సిరిసిల్ల / ఆగస్టు 11 (ప్రజాదివాస్)

తెలంగాణ రాష్ట్రంలో ఆధిపత్య కులాలకు చెందిన జర్నలిస్టులు గ్రీన్ జోన్‌లో ఉంటే, దళిత, గిరిజన జర్నలిస్టులు డేంజర్ జోన్‌లో ఉన్నారని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (టూజౌజీూ) రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే-కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సంఘం తొలి జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా




పాల్గొని ప్రసంగించారు.సమాజంలో దళితులు, గిరిజనులు ఎదుర్కొంటున్న వివక్ష, అణచివేత జర్నలిజం రంగంలోనూ కొనసాగుతోందని గంగన్న పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం దళిత, గిరిజన జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించే బాధ్యతను నిర్వర్తించాలని ఆయన సూచించారు. అయితే ప్రస్తుతం దళిత, గిరిజన జర్నలిస్టులే అనేక సమస్యలను ఎదుర్కొంటుండటం ఆందోళనకరమని అన్నారు. వారిని అణచివేసే ప్రయత్నాలను సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా కృషి చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమని గంగన్న స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ, దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి అక్రిడిటేషన్, సంక్షేమ పథకాల సాధన కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలతో గ్రామీణ మండలంలో ఎర్రబడుతున్న పత్తి చేన్లు

- వర్షాలు పడ్డా.. రైతన్నకు తప్పని తిప్పలు: చేతికొచ్చే దశలో పంటకు తెగుళ్ల కాటు
- పంట రక్షణకు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు అందించాలంటున్న రైతులు

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 11




రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు పత్తి రైతులకు ఒకవైపు ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, మరోవైపు తీవ్ర ఆందోళనలోకి నెట్టివేస్తున్నాయి. మొదట్లో ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి సరైన వర్షాలు ఉండకపోవచ్చని భావించిన రైతన్నలు, వరుసగా పడుతున్న వానలతో ఎంతో సంతోషపడ్డారు. ఈ వర్షాలు చేన్లలో పత్తి మొక్కల ఎదుగుదలకు బాగా ఉపయోగపడ్డాయి. అయితే, ఎడతెరిపి లేకుండా నిరంతరం కురుస్తున్న వర్షాలు ఇప్పుడు పంటకు శాపంగా మారే పరిస్థితి దాపురించింది. పొలాల్లో నీరు నిలిచిపోవడం, వర్ష ప్రభావం పెరగడంతో పత్తి చేన్లలో ఎరుపు బారే తెగులు విస్తరిస్తోంది. వేములవాడ గ్రామీణ మండలంలో ఆకులు ఎర్రబడి రాలిపోతుండటం, వేర్లు కుళ్ళిపోయే ప్రమాదం ఏర్పడటంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు కలవరపడుతున్నారు. పంట చేతికొచ్చే దశలో ఇలాంటి రోగాలు ముసురుకోవడం వల్ల పెట్టుబడులు కూడా దక్కవేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టకపోతే, తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని, అధికారులు స్పందించి పంటను కాపాడుకునేందుకు తగిన వ్యవసాయ సలహాలు, సూచనలు అందించాలని రైతులు కోరుతున్నారు.

# సిరిసిల్లలో హత్య రాజకీయాలను ప్రజలు సహించరు: బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య

- నేత కార్మికుడి హత్య కేసులో సూత్రధారులను కఠినంగా శిక్షించాలి: అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నిరసన

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 11

సిరిసిల్లలో నేత కార్మికుడు వెంగల వెంకటేశం హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ అవలంబిస్తున్న హత్య రాజకీయాలను సిరిసిల్ల ప్రజలు ఎన్నటికీ సహించరని పేర్కొన్నారు. ఈ దారుణ హత్యతో బిఆర్ఎస్ పార్టీకి గానీ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు గానీ ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. పగ ప్రతీకారాలతో జరిగిన ఘటనను తమ పార్టీకి రుద్దేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సిరిసిల్ల పోలీసు వ్యవస్థపై తమకు, తమ పార్టీకి అపారమైన గౌరవం ఉందని తోట అగయ్య తెలిపారు. ఈ హత్య కేసుకు సంబంధించి ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఘటనకు బాధ్యులైన అసలు నిందితులతో పాటు, దీని వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు.ఈ







నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకుడు మ్యాన రవిలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదీ, బండి సంజయ్‌లపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే ఊరుకోం

- వేములవాడలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ వినతి

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 11

వేములవాడలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్‌లపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణ బీజేపీ శ్రేణులు మండిపడ్డారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రధాని, కేంద్రమంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమని, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారిని అలాగే భారత రాజ్యాంగాన్ని అవమానించినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ కట్కం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.





# చెరువు నిండితేనే పాడిపంటలు పుష్కలం..

**– శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు కురవాలని ప్రార్థిద్దాం**

ప్రజాదివాస్ ఆగస్టు 11
కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని ప్రధాన చెరువులో ప్రస్తుతం సుమారు పది అడుగుల మేర నీటి నిల్వ ఉందని, మరో ఐదు అడుగులకు పైగా నీరు చేరితే చెరువు పూర్తిస్థాయిలో నిండి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బీబీపేటకు చెందిన కొరివి నర్సింలు తెలిపారు. ఈ చెరువు కింద వందల ఎకరాల్లో పంటలు సాగు చేసే రైతులు ఆధారపడి ఉన్నారని, చెరువు నిండితే ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్య తీరడంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో బీబీపేట మండలంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇతర ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ బీబీపేట మండలంలో పెద్ద వర్షాలు లేకపోవడంతో చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదని తెలిపారు. రానున్న యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేయాలంటే ఈ చెరువే రైతులకు ప్రధాన ఆధారమని చెప్పారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలంతా కలిసి వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువు నిండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని కొరివి నర్సింలు సూచించారు. నెలపొడుపు రోజున గ్రామంలోని ప్రతి కుటుంబం ఇంటిని శుభ్రం చేసుకుని, ఇంటికి ఒక బిందె శుద్ధి చేసిన నీటిని సిద్ధం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆ నీటిని తీసుకుని గ్రామంలోని శివాలయానికి వెళ్లి పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక శివపూజ నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ శివాలయంలో శివలింగానికి నీటితో అభిషేకం చేసి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు నిండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించాలని కోరారు. గతంలో కూడా వర్షాలు సరిగా కురవని సమయంలో గ్రామ ప్రజలంతా కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆ తర్వాత వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాయని ఆయన గుర్తుచేశారు. పశువులకు మేత, ప్రజలకు ధాన్యం సమృద్ధిగా లభించడంతో గ్రామం సుభిక్షంగా మారిందని తెలిపారు. అదే విధంగా ఈసారి కూడా గ్రామ పెద్దలతో సంప్రదించి, మంచి రోజు చూసుకుని నెలపొడుపు రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తే మంచిదని నిర్ణయించినట్లు కొరివి నర్సింలు చెప్పారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొని





వర్షాలు కురవాలని, చెరువు నిండి రైతన్నలకు సాగునీరు అందాలని కోరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చెరువు నిండితే రైతుల ముఖాల్లో ఆనందం చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే బీబీపేట మండలంలోని వందల ఎకరాల ఆయకట్టు భూములకు ప్రయోజనం చేకూరుతుందని, రైతులు యాసంగిలో కూడా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని కొరివి నర్సింలు తెలిపారు. చెరువు నిండాలని, గ్రామం పచ్చగా కళకళలాడాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసుల కొరడా..

**-100కు పైగా ద్విచక్ర వాహనాలు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

ప్రజాదివాస్ ఆగస్టు 11
కామారెడ్డి జిల్లా కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు,




ట్రాఫిక్ పోలీసులు కలిసి నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 100కు పైగా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని పోలీసులు వాహనదారులకు హెచ్చరించారు. అదేవిధంగా కొన్ని వాహనాలకు పోలీసుల ఆధ్వర్యంలో దగ్గరుండి నెంబర్ ప్లేట్లను అమర్చించారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని, వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో దేవునిపల్లి సీఐ శ్రీధర్ గౌడ్ ఎస్సై రంజిత్, ఎస్సై బాల్ రెడ్డి ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ గౌడ్ పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ..

ప్రజాదివాస్ ఆగస్టు 11
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామానికి చెందిన మద్దికుంట సాయిలు కుమారుడు మద్దికుంట సాయికుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. గత నెల 28వ తేదీన జరిగిన బైక్ ప్రమాదంలో సాయికుమార్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం ఉత్నూర్ గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న గిరిజన యువతికి పునర్జన్మ..

**– యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ వైద్యుల విజయవంతమైన చికిత్స**

ప్రజాదివాస్ ఆగస్టు 11
అత్యంత అరుదైన, ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ గిరిజన యువతికి హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి ప్రాణాలను కాపాడారు. అరుదైన త్రోంబోటిక్ త్రోంబోసిటోపెనిక్ పర్పురా ( టి.టీ.పి.) వ్యాధిని సకాలంలో గుర్తించి అత్యవసర చికిత్స అందించడం ద్వారా యువతి ఆరోగ్యాన్ని మెరుగుపరిచినట్లు వైద్యులు తెలిపారు. కామారెడ్డి మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో యశోద హాస్పిటల్స్ వైద్యులు ఈ అరుదైన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్‌కు చెందిన యువతిలో రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య గణనీయంగా తగ్గడంతో పాటు, వ్యాధి తీవ్రత కారణంగా కీలక అవయవాల పనితీరుపై ప్రభావం పడే ప్రమాదం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అత్యవసరంగా ప్లాస్మా ఎక్స్చేంజ్ చికిత్సరోగి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన వైద్యులు వెంటనే థెరాప్యూటిక్ (ప్లాస్మా




ఎక్స్చేంజ్) చికిత్సను ప్రారంభించారు. దీనితో పాటు స్టెరాయిడ్ థెరపీ, ఇతర అవసరమైన వైద్య చికిత్సలను అందించారు. చికిత్సకు యువతి క్రమంగా స్పందించడంతో ప్లేట్‌లెట్ కౌంట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ క్లినికల్ హెమటాలజిస్ట్ ఢ బీఎంటీ ఫిజీషియన్ డా. జి. విద్యుత్ కుమార్ మాట్లాడుతూ, టీటీపీ చాలా అరుదైనదైనా ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధి అని తెలిపారు. వ్యాధిని సకాలంలో గుర్తించి, ఆలస్యం చేయకుండా థెరాప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ వంటి చికిత్స అందిస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. కీలక అవయవాలపై ప్రభావం టీటీపీ వ్యాధిలో రక్తంలో చిన్న చిన్న గడ్డలు ఏర్పడి, శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్త సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంటుందని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా ప్లేట్‌లెట్ల సంఖ్య తీవ్రంగా తగ్గడం, రక్తహీనత, బలహీనత, జ్వరం, గందరగోళం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉందన్నారు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి తీవ్రంగా మారే ప్రమాదం ఉన్నందున సకాలంలో వైద్యులను సంప్రదించడం అత్యంత కీలకమని సూచించారు. అత్యాధునిక వైద్య సేవలు యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా అత్యున్నత వైద్య సేవలను అందిస్తూ వస్తోందని వైద్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని తమ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్లిష్టమైన, అరుదైన వ్యాధులకు కూడా చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి మెడికల్ సెంటర్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో వైద్యులు టీటీపీ వ్యాధి, దాని తీవ్రత, లక్షణాలు, సకాలంలో వ్యాధి నిర్ధారణ, అత్యవసర చికిత్స ప్రాముఖ్యతపై వివరించారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న యువతికి సకాలంలో సరైన చికిత్స అందించడం ద్వారా ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వైద్య రంగంలో విజయవంతమైన కేసుగా నిలిచిందని పేర్కొన్నారు.

# అధ్వానంగా లింగంపేట – సనుగుల రహదారి

**– ప్రమాదకరంగా గుంతల రోడ్డు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం!**
**– మురుగు నీటితో చెరువులా మారిన రోడ్డు.. పట్టించుకోని అధికారులు**
**– రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికుల డిమాండ్**

చందుర్తి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 11
చందుర్తి మండలం లింగంపేట గ్రామం నుంచి సానుగుల, రామారావుపల్లె, కిష్టంపేట తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా అధ్వానంగా తయారై ప్రయాణికులకు చుక్కలు



చూపిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల రోడ్లు గోతులమయంగా మారి ప్రయాణం తీవ్ర నరకప్రాయంగా పరిణమించిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లింగంపేట గ్రామం నుంచి సానుగుల వెళ్లే మార్గంలో ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటితో పాటు, పొలాల నీరు, వర్షపు నీరు రోడ్డుపైకే చేరడంతో నిత్యం నీరు నిలిచి పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా లింగంపేట బస్ స్టాప్ సమీపంలో ప్రమాదకర రీతిలో గోతులు పడటంతో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు నడిపే క్రమంలో వాహనాలు ఒక పక్కకు ఒరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. పగటి పూటే కాకుండా, రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. నడిచి వెళ్లే బాటసారులు, రైతులు కూడా ఈ బురద, గుంతల వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి దుస్థితిపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించాలని, వెంటనే గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దోమకొండ గుండ్ల చెరువు వద్ద పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**– ముగ్గురు వ్యక్తుల పట్టివేత.. రూ.28 వేల నగదు స్వాధీనం**

ప్రజాదివాస్ ఆగస్టు 11
కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గుండ్ల చెరువు వద్ద నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దోమకొండ ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మంగళవారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పేకాటలో వినియోగిస్తున్న రూ. 28,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించి సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు



తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, “జూదం గెలుపు కాదు.. జీవితాన్ని ఓడించే వ్యసనం” అని అన్నారు. జూదానికి బానిసై విలువైన సమయం, డబ్బును కోల్పోవడంతో పాటు కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా యువత పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుపై దృష్టి సారించాలని కోరారు. జూదం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన చివరకు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలకు దారితీస్తుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్-100కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
12-08-2026

# కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో 6 కిలోల గంజాయి స్వాధీనం..

-నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో ఎక్సైజ్, డీటీఎఫ్ సిబ్బంది సంయుక్త తనిఖీలు

-నిందితుల కోసం గాలింపు



ప్రజాదివాస్ ఆగస్టు 11

కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 6 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంబల్‌పూర్ నుంచి నాందేడ్ వైపు వెళ్తున్న నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. కామారెడ్డి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, కామారెడ్డి జిల్లా మద్య నిషేధ అధికారి ముకుందరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ (డీటీఎఫ్) అధికారులు రైల్వే పోలీసుల సహకారంతో నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 6 కిలోల ఎండు గంజాయి పట్టుబడినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. అయితే గంజాయిని తరలిస్తున్న నిందితులు మాత్రం అధికారులకు చిక్కకుండా పరారైనట్లు పేర్కొన్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సీఐ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంయుక్త తనిఖీల్లో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, డీటీఎఫ్ సీఐ సుందల్ సింగ్, ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు, శరత్ కుమార్, ట్రైనీ ఎస్సైలు అనిల్, మధుతో పాటు సిబ్బంది జాన్, ఫరీద్, అమృత్ రెడ్డి, శంకర్, పవన్, నర్సింలు, శరత్, దినేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీలో ఎండకు అలమటించిన విద్యార్థులు

- రాజకీయ ఆర్భాటానికి విద్యార్థుల బలి..!
- తిరంగా ర్యాలీలో ఎండకు అలమటించిన చిన్నారులు
- నాయకుల నిర్లక్ష్యంతో మండుటెండలో మూడు కిలోమీటర్ల నడక
- మధ్యాహ్నం వరకూ రోడ్లపైనే విద్యార్థులు
- వైద్య సదుపాయాలు అందుబాటులో ఏర్పాటు చేశారా..
- చిన్న బిస్కెట్ ప్యాకెట్ ఇచ్చి బాధ్యత ముగించుకున్న నిర్వాహకులు
- పాఠశాల యాజమాన్యాల తీరుపై తల్లిదండ్రుల మండిపాటు
- విద్యార్థి సంఘాల నేతల మౌనం దేనికోసం..
- మండుటెండలో విద్యార్థుల నడకపై ప్రశ్నలు ఎక్కడ..
- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విచారణ జరపాలని డిమాండ్

ప్రజాదివాస్ ఆగస్టు 11

కొత్తగూడెం,దేశభక్తిని చాటడం మంచిదే.. కానీ రాజకీయ నాయకుల ప్రచార ఆర్భాటం కోసం అభం శుభం తెలియని చిన్నారులను మండుటెండలో రోడ్లపైకి తీసుకురావడం ఎంతవరకు సమంజసం.. కొత్తగూడెం పట్టణంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరించిన తీరుపై తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాయకుల ఆలస్యం, నిర్వాహకుల నిర్లక్ష్యంతో విద్యార్థులు నడిరోడ్డుపై ఎండకు అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రకాశం స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, అండర్‌గ్రౌండ్, సింగరేణి సూపర్ బజార్, గణేష్ టెంపుల్, ఓల్డ్ డిపో సెంటర్, గోధుమవాగు బ్రిడ్జి మీదుగా లక్ష్మీదేవిపల్లి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర సాగింది. ఉదయం వేళల్లోనే ముగించాల్సిన కార్యక్రమం నాయకుల రాక ఆలస్యం, నిర్వహణ లోపాలతో మధ్యాహ్నం వరకు కొనసాగింది. నెత్తిన మిట్టమధ్యాహ్నపు ఎండ కాస్తున్నా.. మధ్యాహ్నం 12 గంటలు దాటినా విద్యార్థులను రోడ్లపై నడిపించడంతో పలువురు చిన్నారులు ఆయాసం, నీరసం తో అల్లాడిపోయారు. ఇంత జరిగినా విద్యార్థుల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ చూపని నిర్వాహకులు.. చివరకు ఒక్కో విద్యార్థి చేతిలో బిస్కెట్ ప్యాకెట్ పెట్టి పంపించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిన్నారులకు తగినంత మంచినీరు, విశ్రాంతి, వైద్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతను కూడా విస్మరించారని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. దేశభక్తి కార్యక్రమాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. నాయకుల మెప్పు కోసం చిన్నారుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం ఏమిటని నిలదీస్తున్నారు. నాయకులు సమయానికి రాకపోతే కార్యక్రమం వాయిదా వేయడం లేదా విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు తరలించాల్సిన బాధ్యత నిర్వాహకులు, పాఠశాల యాజమాన్యాలపై ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. మరోవైపు మండుటెండలో విద్యార్థులను మూడు కిలోమీటర్ల మేర నడిపించడంపై విద్యార్థి సంఘాల నేతలు ఎందుకు స్పందించలేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు గొంతెత్తే విద్యార్థి సంఘాల నేతల మౌనం దేనికోసం అన్న చర్చ జరుగుతోంది.



చిన్నారులు ఎండలో అల్లాడుతున్నా.. వారి తరఫున ప్రశ్నించేవారు.. నిలదీసేవారు...ఎక్కడ అంటూ పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ కార్యక్రమం కావడంతోనే విద్యార్థి సంఘాల నేతలు మౌనం వహించారా.. అన్న ప్రశ్నలు తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నుంచి వినిపిస్తున్నాయి. దేశభక్తి, జాతీయ జెండా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించాలనుకుంటే పాఠశాలల ఆవరణలోనే కార్యక్రమాలు నిర్వహించవచ్చని మేధావులు సూచిస్తున్నారు. రాజకీయ ప్రచార కార్యక్రమాలకు చిన్నారులను గంటల తరబడి ఎండలో నడిపించడం మాత్రం బాధ్యతారాహిత్యమని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజాసంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దేశభక్తి పేరుతో చిన్నారుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే పరిస్థితులకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
12

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) 1&2 సంవత్సరం ఫలితాలు విడుదల

ప్రజాదివాస్ ఆగస్టు 11



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఏప్రిల్/మే లో జరిగిన ×× &×ఎ సెమిస్టర్స్ ఎగ్జామినేషన్ ఫలితాలను కాలేజీఎట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి. ఎస్. ఆర్ రాజేంద్ర సింగ్ చేతుల మీదగా విడుదల చేయటం జరిగింది. కళాశాల ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేసి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందమును అభినందించడం జరిగింది. అలాగే విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో విద్యను అభ్యసించాలని తద్వారా అత్యుత్తమ శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఏ ఈ డి పి కోర్సులపై విద్యార్థుల జిజ్ఞాస ప్రాజెక్టులపై మరియు అడ్మిషన్ల ప్రక్రియపై వివరముగా ప్రసంగించి సూచనలను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ విద్యార్థుల యొక్క ప్రగతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# నా దేశం,నా జెండా, నా గర్వం, నినాదంతో జాతీయ జెండాల పంపిణీ..

- దేవునిపల్లి 35,10,12, వార్డుల్లో బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం

ప్రజాదివాస్ ఆగస్టు 11

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్, ఘర్,తిరంగ్, నా దేశం.. నా జెండా.. నా గర్వం' అనే నినాదంతో దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించే కార్యక్రమంలో భాగంగా దేవునిపల్లి ప్రాంతంలోని 10, 11, 12, 13, వార్డుల్లో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యార్థులు,



యువత, యువకులు దేశభక్తి భావంతో ముందుకు రావాలని కోరారు. 'నా దేశం.. నా జెండా.. నా గర్వం' అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని, జాతీయ జెండాకు గౌరవం చాటుతూ దేశభక్తిని చాటుకోవాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, సమైక్యతను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని నీలం చిన్నరాజులు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల బాలకిషన్, సీనియర్ నాయకులు తెలు స్వామి, రజినీకాంత్ రావు, కౌన్సిలర్లు మాధవి, రవీందర్, వినోద్, రాజు పాటిల్, విశ్వకర్మ కన్వీనర్ సతీష్, రాజేందర్ రావు, నవీన్, రాజశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల కొత్తపేటలో పింఛన్ దరఖాస్తుల స్వీకరణ

ప్రజాదివాస్ ఆగస్టు 11



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని తాళ్ల కొత్తపేట గ్రామంలో వివిధ రకాల పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సర్పంచ్ ద్యావనపల్లి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో కొనసాగింది. అర్హులైన లబ్ధిదారుల నుంచి పింఛన్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎల్కటూరి లక్ష్మీరాజం, దరఖాస్తుదారులు రంగు శంకరమ్మ, గుండ లక్ష్మి, ఎల్కటూరి సౌజన్య, మామిడాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి-బిడ్డల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో నూతన 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాదివాస్ ఆగస్టు 11

నందిగామ తల్లి--బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది కూటమి నేతలతో కలిసి నూతన 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని ఆమె ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తల్లి--బిడ్డల సంరక్షణకు అవసరమైన రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు నందిగామ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను మరింత విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు తల్లి--బిడ్డల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే



సూచించారు నూతన 102 వాహనం అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు బాలింతలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి క్యాంపెైన్ నిధులు మంజూరు చేయాలి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లకు త్వరగా అనుమతులివ్వాలి
- జంతువుల కదలికలపై వీడియో, ఆడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి ఎంపీ కడియం కావ్య

ప్రజాదివాస్ ఆగస్టు 11

కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ క్యాంపైన్ నిధులు మంజూరు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి వివరించారు. హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్కులో సింహాల ఎన్‌క్లోజర్, నైట్ షెల్టర్, హైనా, జాకల్, వైల్డ్‌డాగ్ ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లు, సరీసృపాల ఎన్‌క్లోజర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే కేంద్ర జూ అథారిటీకి సమర్పించిందని ఎంపీ తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు సవరణలు చేసి డిజైన్లు, డ్రాయింగ్‌లు సమర్పించినందున వాటికి త్వరగా ఆమోదం ఇవ్వాలని కోరారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూలాజికల్ పార్కులో జంతువుల సంరక్షణతో పాటు మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి, పార్కు విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాంపా నిధులను విడుదల చేసి ఈ పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జంతువుల కదలికలు, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వాటి సంరక్షణ, భద్రతను పర్యవేక్షించేందుకు వీడియో, ఆడియో రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. ఆధునిక పర్యవేక్షణ సదుపాయాలతో జంతువుల సంరక్షణ మరింత సమర్థంగా చేపట్టవచ్చని తెలిపారు. కాకతీయ జూలాజికల్ పార్కును వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ విద్య, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే వరంగల్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు



స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ డా. కడియం కావ్య చేసిన విజ్ఞప్తులపై కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్ సానుకూలంగా స్పందించారు. కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వెల్లడించారు.

# మెగా టెక్స్‌టైల్ పార్క్ పురోగతిపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రజాదివాస్ ఆగస్టు 11



వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ అమలు పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్క్‌లో భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, ఉత్పత్తి ప్రారంభం, ఉద్యోగాల కల్పనపై వివరాలు వెల్లడించాలని ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా స్థానిక యువత, మహిళలు, ఎస్సీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు ఎన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లోక్‌సభలో దేశవ్యాప్తంగా ఏడు పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో తెలంగాణలోని వరంగల్‌ను ఒక ప్రాంతంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. వరంగల్ పార్క్‌ను బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం సమాధానంపై ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పీఎం మిత్ర పార్క్ కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్టు కాకుండా తెలంగాణలోనే అతిపెద్ద ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే భవిష్యత్తులో ప్రకటించిన లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన వేగంగా పెరగాలని అన్నారు. వరంగల్‌లోని యువతకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బలహీన వర్గాలకు పార్క్‌లో తగిన ప్రాధాన్యత కల్పించేలా కేంద్రం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్‌ను జౌళి రంగానికి జాతీయ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ ప్రజలకు మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు తీసుకురావడానికి తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 'ఎమ్మెల్యే విద్యాయాత్ర మన ఎమ్మెల్యే మన బడి'కి శ్రీకారం

- డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ప్రజాదివాస్ ఆగస్టు 11

అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా 'నేను సైతం చేయూత--విద్యా అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా 'ఎమ్మెల్యే విద్యాయాత్ర--మన ఎమ్మెల్యే మన బడి' కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం గండుగులపల్లిలోని తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పోలీసు, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, మాదకద్రవ్యాల రహిత అశ్వారావుపేట నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం చీకటిమయం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ





చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యా ప్రమాణాలపై పరిశీలన అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యా ప్రమాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. తరగతి గదులు, వసతి గృహం, తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ వారి చదువు, సమస్యలు, అవసరాలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే 'ఎమ్మెల్యే విద్యాయాత్ర--మన ఎమ్మెల్యే మన బడి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈదప్ప, దమ్మపేట మండల శిక్షణ కలెక్టర్ ఎం. మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జగపతిరావు, సీఐ నాగరాజు, ఎస్ఐ రాజేష్, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బోనాల జాతరలో : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

ప్రజాదివాస్ ఆగస్టు 11





జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సర్కిల్‌లో తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, జగిత్యాలలో మొట్టమొదటిసారిగా తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహించడం అభినందనీయమన్నారు. బోనాలు తెలంగాణ ప్రజలకు కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలతో ముడిపడిన ఒక ఎమోషన్ అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, జానపద కళలను భావితరాలకు అందించడంలో యూట్యూబర్స్, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయ్యాల చంద్రకళ శంకర్, మానపూరి పవిత్ర మహేష్ మరియు యూట్యూబర్స్, కళాకారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ రాజేష్ చంద్ర..

- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి.. కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాదివాస్ ఆగస్టు 11

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మంగళవారం దోమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రికార్డు గదులు, రైటర్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, కేసులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, రికార్డుల నవీకరణ, దర్యాప్తు పురోగతిపై ఎస్పీ ఆరా తీశారు. కేసుల నమోదు, దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే బాధితులు, ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, చట్టపరమైన పరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని అన్నారు. నేరాల నియంత్రణకు నిరంతర నిఘా ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ, బీట్‌లు, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘా ఉంచడంతో పాటు రౌడీషీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డయల్-100 ద్వారా వచ్చే అత్యవసర సమాచారంపై పోలీసులు వెంటనే



స్పందించి, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని మరింత పెంచాలని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో బిక్కనూర్ సీఐ నరేష్, దోమకొండ ఎస్సై ప్రభాకర్, ఇతర ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎంజేపీ బాలికల పాఠశాలలో హెచ్ పి వి వ్యాక్సిన్

ప్రజాదివాస్ ఆగస్టు 11



ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో 14-15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినిలకు హెచ్ పి వి వ్యాక్సిన్ అనగా హ్యూమన్ పాపిలోమా వైరస్ ను సర్వైకల్ క్యాన్సర్ సోకకుండా ఉండడానికి ఈ వ్యాక్సిన్ ను అందించారు. ఇందులో భాగంగా ఆత్మకూరు పీహెచ్ సి బృందం అయిన మెడికల్ ఆఫీసర్ డా.స్పందన,సి హె ఓ జూనెడీ, హెల్త్ సూపర్ వైజర్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ అనిల్, స్టాఫ్ నర్స్ అశ్వినీ,ఏ న్ ఎం ఎల్లమ్మ మరియు పాఠశాల హెల్త్ సూపర్ వైజర్ ఎండి.అస్మా పాల్గొన్నారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
12-08-2026

# అందుకే ఆమిర్‌ను గమనించలేదు



బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రం 'బట్వారా 1947'. సన్నీ దేఓల్ ప్రధాన పాత్రలో నటించారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించారు. ప్రీతి జింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ సినీప్రియుల్ని ఆకట్టుకుంది. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల సమయంలో ప్రీతి జింటా, ఆమిర్ ఖాన్‌ను పట్టించుకోలేదనే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వీడియోపై ప్రీతి జింటా స్పందిస్తూ.. "క్లిక్‌బైట్ కోసం ఇలాంటి పనులు చేయడం మంచిది కాదు. నేను లోపల కొన్ని షాట్స్ షూట్ చేయాలనే తొందరలో, అలాగే 'బట్వారా 1947' ప్రమోషన్స్ కోసం ఫ్లైట్ అందుకోవాలనే కంగారులో ఉన్నాను. అందుకే ఆమిర్‌ను గమనించలేదు. ఒకవేళ మీ ఉద్దేశం ఏదైనా ప్రతికూలతను ప్రచారం చేయడమే అయితే ఇకపై నేను ఆగి ఫొటోలు దిగుతానని మాత్రం ఆశించవద్దు. ఆమిర్ పట్ల నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ప్రచారం చేయడం మంచి పద్ధతి కాద"ని ఆమె అన్నారు.

# జాన్వీ.. శ్రీలీల.. ఓ ప్రేమకథ?



ఒకరేమో స్టెప్పులతో సినీ ప్రియుల్ని అదరగొడితే.. మరొకరేమో అందం, అభినయంతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తారు. ఇలాంటి ఇద్దరు అందాల భామలు.. ఒకే వ్యక్తితో ప్రేమలో పడితే ఎలా ఉంటుంది. థియేటర్లలో ప్రేక్షకులకు పండగే కదా! ఇదంతా కథానాయికలు శ్రీలీల, జాన్వీ కపూర్‌ల గురించే. ఈ తారలిద్దరూ కలిసి ఓ రొమాంటిక్ చిత్రంలో నటించబోతున్నారట. గునీత్ మోంగా, ఏక్తా కపూర్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమా కోసం ప్రస్తుతం కథానాయకుడిని ఖరారు చేసే పనిలో చిత్రబృందముందని సమాచారం. "ఉమేశ్ బిస్ట్ రాబోయే చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణను ఈ ఏడాది అక్టోబరు లేదా నవంబరులో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# నాది వైజాగ్‌తో ఎన్నో ఏళ్ల అనుబంధం

'వైజాగ్‌తో నాది ఎన్నో ఏళ్ల అనుబంధం. విశాఖ సమీపంలో ఇటీవల ప్రధాని చేతుల మీదుగా కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రారంభం కావడం సంతోషంగా ఉంది' అన్నారు అల్లు అర్జున్. అత్యాధునిక సాంకేతికతతో వైజాగ్‌లో 'ఏఏఏ సినిమాస్' థియేటర్లను నిర్మించారు. దీన్ని ఆదివారం అల్లు అర్జున్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "గంగోత్రి సినిమా సమయంలో ఇక్కడి రోడ్లపై నేను నడిచే వాడిని. నన్నెవరూ గుర్తు కూడా పట్టేవాళ్లు కాదు. ఇప్పుడు ఈ రోడ్డులో నడవలేకపోతున్నాను. వైజాగ్ వచ్చిన ప్రతీసారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూనే ఉంటాను. నాకు వ్యక్తిగతంగా ఎంతో ఇష్టమైంది వైజాగ్. ఇలాంటి సిటీకి ఇంత పెద్ద ఇనార్బిట్ మాల్ రావటం ఎంతో ఆనందంగా ఉంది. ఇండియాలో ఎక్కడా లేని స్పెషల్ స్క్రీన్ వైల్డ్ ఫైర్ టెక్నాలజీతో 'ఏఏఏ సినిమాస్' రావటం వ్యక్తిగతంగా నాకెంతో ఆనందంగా ఉంది" అన్నారు. అనంతరం థియేటర్‌లో ఏర్పాటు చేసిన తన(పుష్ప గెటప్) విగ్రహం వద్ద అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగారు అల్లు అర్జున్. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాతలు అల్లు అరవింద్, సునీల్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజులు.. రెండు సినిమాలు.. బాక్సాఫీస్ వద్ద నయన్ జం నయన్



సాధారణంగా ఇండస్ట్రీలో హీరోలు నటించిన సినిమాలు రోజుల వ్యవధిలో విడుదల కావడాన్ని చూస్తుంటాం. కానీ, ఓ అగ్రకథానాయిక నటించిన రెండు సినిమాలు 48 గంటల వ్యవధిలో థియేటర్‌లలో సందడి చేయడం అరుదు. ప్రస్తుతం నయనతార సరిగ్గా ఇలాంటి అరుదైన రికార్డుతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు.'టాక్సిక్' : గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాలో కన్నడ స్టార్ హీరో యశ్‌తో కలసి నయనతార యాక్షన్ మోడ్‌లోకి దిగనున్నారు. ఇందులో ఆమె గంగ అనే గ్యాంగ్‌స్టర్‌గా ఒక శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. బిగ్ స్కేల్ యాక్షన్ ఎపిసోడ్‌లతో రూపుదిద్దుకున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆగస్టు 26న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.'హాయ్' : యశ్ సినిమా విడుదలైన రెండు రోజులకే యంగ్ హీరో కవిన్‌కు జోడీగా నయనతార ప్రేక్షకులకు 'హాయ్' చెప్పేందుకు రానున్నారు. మొదట ఆగస్టు 14న విడుదల కావాల్సిన ఈ చిత్రం ఆగస్టు 28కి వాయిదా పడింది. 'టాక్సిక్' యాక్షన్ వాతావరణానికి పూర్తిగా భిన్నమైన శైలిలో ఈ సినిమాలో ఆమె అలరించనున్నారు. 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తే, ఆ వెంటనే వచ్చే 'హాయ్' చిత్రం ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనేది సినీ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. ప్రమోషన్స్‌లోనూ లేడీ సూపర్ స్టార్..సాధారణంగా నయనతార తన సినిమాల ప్రమోషన్‌లకు, ఈవెంట్‌లకు దూరంగా ఉంటారు. కానీ ఈసారి తన శైలిని మార్చుకొని ప్రచారంలో జోరు పెంచారు. 'టాక్సిక్' గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనడమే కాకుండా, 'హాయ్' సినిమా ప్రమోషన్లలో కూడా యాక్టివ్‌గా పాల్గొంటూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. తాను ప్రచారానికి దూరంగా ఉండడానికి ప్రత్యేక కారణాలు ఏవీ లేవని.. ఈ విషయంలో తాను అంత సమర్థురాలిని కాదని, అందుకే దూరంగా ఉంటానని తెలిపారు.



# కొరియన్ కనకరాజు హవా.. కలెక్షన్స్ ఎంతంటే!

'కొరియన్ కనకరాజు'గా అభిమానులను పలకరించి వరుణ్‌తేజ్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి.. వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలిచింది. ఇప్పటి వరకూ రూ.35కోట్లు సొంతం చేసుకున్నట్లు టీమ్ వెల్లడించింది కృష్ణ డైలాగ్ మహేశ్ చెబితే.. సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన వీడియో చూశారా!ఇక వరుణ్‌తేజ్ సాధించిన విజయంపై నాగబాబు భావోద్వేగ పోస్ట్ పంచుకున్నారు. "ఐదేళ్లుగా తన కష్టాన్ని దగ్గర నుంచి చూశాను. నిశ్శబ్దంగా ఎన్నో భరించాడు. నిరాశ ఎదురైనప్పటికీ ప్రయత్నించడం ఆపలేదు. వైఫల్యాలను మౌనంగా మోశాడు. ఐదేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత చివరకు ఈ రోజు పరిస్థితులు అనుకూలించాయి. గొప్ప విజయం వరించింది" అని నాగబాబు పోస్ట్ పెట్టారు.